క్లుప్తంగా

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న వలంటీర్లు

ఓర్వకల్లు: మండలంలోని లొద్దిపల్లె గ్రామానికి చెందిన 18 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. గ్రామంలో మొత్తం 21 మంది పనిచేస్తుండగా 18 మంది వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ మల్లీశ్వరికి అందజేశారు. వాటిని ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పని చేస్తామన్నారు.

నేటి నుంచి కంబదహాల్‌లో దేవర

సి.బెళగల్: మండల పరిధిలోని కంబదహాల్ గ్రామ దేవత సుంకులా పరమేశ్వరిదేవి దేవరను మంగళ, బుధవారం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో మూడేళ్ల కోసారి దేవర నిర్వహించడం ఆనవాయితీ. మంగళవారం పిండివంటలతో అమ్మవారికి నైవేద్యం సమర్పణ ఉంటుందన్నారు.

నేడు వెంకటగిరిలో ఎన్నికల ప్రచారం

కోడుమూరు రూరల్: మండలంలోని వెంకటగిరి గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రచారం చేయనున్నారని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

కిరాణ షాపులో అగ్నిప్రమాదం



అగ్నిప్రమాదంలో కాలిపోయిన కిరాణషాపు

కోడుమూరు రూరల్: కోడుమూరులోని శ్రీకృష్ణ జనరల్ స్టోర్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన గోపాలకృష్ణ జనరల్ స్టోర్‌ను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దుకాణంలో మంటలు చెలరేగాయి. అదుపు చేసేందుకు ప్రయత్నించినా లాభం లేకపోయింది. విషయం తెలుసుకున్న కోడుమూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.5 లక్షల విలువ చేసే కిరాణ వస్తువులు కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు.

రెండు గడ్డివాములు దగ్ధం

కల్లూరు: మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో సోమవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అనీల్‌కుమార్, అల్లుగుండు శ్రీను పశువుల కోసం గడ్డివాము వేసుకున్నారు. ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి. కర్నూలు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రెండు పశువులకు స్వల్ప గాయాలయ్యాయి.

వైభవంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

సి.బెళగల్: హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కల్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. మాజీ సర్పంచ్‌లు సీబీ వసుంధరమ్మ, చిన్న మునెప్ప పాల్గొన్నారు. మంగళవారం రథోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

● క్రిష్ణదొడ్డి గ్రామంలోని కోన వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున స్వామివారు గరుడ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం కుంకుమార్చన, రాత్రి స్వామిఆరిని కల్యాణం, ఆ తర్వాత ప్రభోత్సవం ఘనంగా జరిగింది.



క్రిష్ణదొడ్డిలో గరుడవాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

పదిలో మెరిసిన విద్యా కుసుమాలు

- సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు
- మరోసారి బాలికలదే పైచేయి
- అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు

కోడుమూరు రూరల్: పదో తరగతి ఫలితాల్లో కోడుమూరు మండలంలోని ప్రభుత్వ విద్యార్థులు సత్తా చాటారు. కోడుమూరు మోడల్ స్కూల్‌కు చెందిన గడిగె ప్రశాంత్ 586 మార్కులతో ప్రతిభ చాటాడు. అలాగే సారిక 555, ప్రకాష్ 546 మార్కులు సాధించారు. బాలికల హైస్కూల్‌కు చెందిన జాబిల్లి 564 మార్కులు సాధించగా, అరుణ 563, అఖిల 536 మార్కులు సాధించారు. ప్యాలకుర్తి హైస్కూల్‌కు చెందిన ఇలియాస్ 526, సుకన్య 511, ఆసిఫ్ 509, పులకుర్తి హైస్కూల్‌కు చెందిన యోగీశ్వరయ్య గౌడ్ 503, కోడుమూరు హైస్కూల్‌కు చెందిన సుజయ్ 539 మార్కులు సాధించి సత్తా చాటారు. మండలంలో మొత్తం 999 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 507 (51 శాతం) ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ వసంతలక్ష్మి తెలిపారు.



ప్రశాంత్ కుమార్, 586 మార్కులు



సారిక, 555 మార్కులు



ప్రకాష్, 546

గోరంట్ల గురుకులంలో 100 శాతం ఉత్తీర్ణత

మండలంలోని గోరంట్ల మహాత్మా జ్యోతిభాపూలే బాలుర పాఠశాలలో 69 మంది పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఇందులో మహేష్ అత్యధికంగా 586 మార్కులు, నిఖిల్ 581, మంజునాథ్ 572 మార్కులతో సత్తా చాటారు.

మెరిసిన గ్రామీణ విద్యార్థులు

సి.బెళగల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన గ్రామీణ విద్యార్థులు సత్తా చాటారు. మండల వ్యాప్తంగా 14 మంది 500 మార్కులకుపైగా సాధించారు. సి.బెళగల్ మోడల్ స్కూల్‌లో 74 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 59 మంది(80 శాతం) పాస్ అయ్యారని ప్రిన్సిపాల్ వంశీ మోహన్ తెలిపారు. గుండ్రేవుల గ్రామానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు బి.జగన్ 569 మార్కులు, అలువాల గ్రామానికి చెందిన వంశీ 568, రోహిణి (551), వెంకటేష్ (531), రమణమ్మ (511) మార్కులతో సత్తాచాటారు. అలాగే యుగంధర్‌నాయక్ 545, శుశాంత్ 535, సురేష్ 533 (గురుకుల పాఠశాల), మంజునాథ్ 528 (బురాన్‌దొడ్డి జెడ్పీ హైస్కూల్), ఎస్తేరురాణి 527 (సి.బెళగల్ జెడ్పీ హైస్కూల్), పెద్దరాయుడు 515, (ఇనగండ్ల జెడ్పీ హైస్కూల్), జశ్వంత్‌రాజు 505, (ఇనగండ్ల జెడ్పీ స్కూల్), గోవర్ధన్, (పోలకల్ జెడ్పీ స్కూల్), దేవకుమారి 501 (కేజీబీవీ) మార్కులతో ప్రతిభ కనబరిచారు. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 76 శాతం, సంగాల జెడ్పీ స్కూల్‌లో 66.67 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 793 మందికి గాను 373 మంది విద్యార్థులు(బాలురు-225, బాలికలు-148) పాస్ అయినట్లు ఎంఈఓ జ్యోతి తెలిపారు.



జగన్ 569



రోహిణి 551



యుగంధర్ నాయక్ 545



శుశాంత్ 535



వెంకటేష్ 531



వంశీ (568)కి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

విద్యార్థుల ప్రతిభ

గూడూరు: పట్టణానికి చెందిన జ్యోతి ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.సాయిచరణ్ 580 మార్కులు, కె.గోవర్ధన్ 574, పూజిత బాయి 566 సాధించినట్లు కరస్పాండెంట్ ఎస్ఏ జిలానీ తెలిపారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 116 మంది పరీక్షలు రాయగా 33 మంది ఉత్తీర్ణులయ్యారు. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 105 మందికి 68 మంది, కేజీబీవీ పాఠశాలలో 36 మంది విద్యార్థులకు 20 మంది పాస్ అయినట్లు ఎంఈఓ సునీలమ్మ తెలిపారు.

గూడూరు రూరల్: జూలకల్ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. షాహిద్‌బాషా 546 మార్కులు, చంద్రకళ 534, భవ్యశ్రీ 515 మార్కులు సాధించారు. మొత్తం 92 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 58 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే మునగాల హైస్కూల్‌లో 19 మందికి గాను 13 మంది, చనుగొండ్ల హైస్కూల్‌లో 69 మందికి 20 మంది, గుడిపాడు హైస్కూల్‌లో 29 మందికి 11 మంది, పెంచికలపాడు హైస్కూల్‌లో 24 మందికి 10 మంది ఉత్తీర్ణులయ్యారు.



డి.సాయి చరణ్ 580



కె.గోవర్ధన్ 574



పూజిత 566



షాహిద్‌బాషా 546



చంద్రకళ 534

పాణ్యంలో 83.5 శాతం ఉత్తీర్ణత

పాణ్యం: మండలంలో మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలల్లో 497 మంది పరీక్షలు రాయగా 410 మంది (83.5) ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కోటయ్య తెలిపారు. నెరవాడ మెట్ట వద్ద ఉన్న బీసీ బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలకు చెందిన జుబేదాబేగం 589 మార్కులు, జ్యోతి, రజియా 588 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలలో 78 మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోనూ 30 మందీ పాస్ అయ్యారు. కె.జయశ్రీ 532 మార్కులు సాధించింది. అలాగే ఆశ్రమ బాలికల పాఠశాలలో 57కి 52, తమ్మరాజుపల్లె పాఠశాల 12కి 6, బలపనూరు ఉన్నత పాఠశాల 31కి 18, మద్దూరు ఉన్నత పాఠశాల 30 మందికి గాను 27, కొణిదేడు 17కి 6, నెరవాడ మెట్ట 16కి 9, గోరుకల్లు పాఠశాల 20కి 17, ఏపీ మోడల్ స్కూల్‌లో 82కి 75, పాణ్యం ఏపీటీడబ్ల్యూఆర్ 18కి 16, పాణ్యం ప్రభుత్వ పాఠశాలలో 106 మంది పరీక్షలు రాయగా 76 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో అంజలిబాయి 561, ఆసియా 527, రాందాస్ నాయక్, చరణ్‌నాయక్ 544, సమీరా 509 మార్కులతో సత్తా చాటారు.



జుబేదా బేగం, 589



జయమాధురి, 578



వందశాతం ఉత్తీర్ణత సాధించిన కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యారులు

ఓర్వకల్లులో 67 శాతం ఉత్తీర్ణత

- వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఏపీఆర్ విద్యార్థులు
- రెండో స్థానంలో కేజీబీవీ స్కూల్

ఓర్వకల్లు: పదో తరగతి పరీక్షల్లో మండలానికి చెందిన మొత్తం 943 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 635 మంది(67 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇందులో కాల్వబుగ్గ గురుకుల పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత (85 మంది విద్యార్థులు) నమోదైంది. కేజీబీవీ పాఠశాలలో 40 మందికి గాను 33 మంది(83 శాతం), ఏపీ మోడల్ స్కూల్‌లో 94 మందికిగాను 71 మంది (82 శాతం) కన్నమడకల జెడ్పీ స్కూల్‌లో 23 మందికి 17 మంది (74 శాతం) ఉత్తీర్ణులయ్యారు. అలాగే జెడ్పీహెచ్ఎస్ ఉయ్యాలవాడ 66 శాతం, జెడ్పీ హెచ్ స్కూల్ నన్నూరు, మీదివేముల 61 శాతం, సోమయాజులపల్లె 58 శాతం, పూడిచెర్ల 52 శాతం, శకునాల 51 శాతం, హుసేనాపురం 41 శాతం, లొద్దిపల్లెల్లో 34 శాతం నమోదైనట్లు ఎంఈఓ ఓంకార్‌యాదవ్ వెల్లడించారు. ప్రైవేట్ పాఠశాలల్లో కాల్వబుగ్గ కాకతీయ స్కూల్ 96 శాతం, బాలభారతి 93 శాతం, బుగ్గరామేశ్వర 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాల్వబుగ్గ గురుకుల పాఠశాలకు చెందిన కె.సూర్యతేజరెడ్డి 588, వెంకటనవదీప్‌రెడ్డి 584, ప్రకాష్ 583, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన రిషితారెడ్డి(572), సూర్యతేజశ్విని(565), కార్తీక్‌రెడ్డి(557), అజయ్(552), జయప్రకాష్(545) మార్కులతో సత్తాచాటారు.



సూర్యతేజారెడ్డి 588



వెంకట నవదీప్ రెడ్డి, 584,



ప్రకాష్ 583



రిషితారెడ్డి, 572



సూర్యతేజశ్విని 565

కల్లూరులో 74.41 శాతం

కల్లూరు: మండలంలో 74.41శాతం ఉతీర్ణత సాధించారు. మొత్తం 2,911 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 2,166 మంది ఉతీర్ణులైనట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. పెద్దపాడులోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు బి.మీనాక్షి బాయి-575, కె.యామిని-564, వీపీ సురేఖ-548 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఈరన్నరావు పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ విద్యార్థిని జీకే అంజని -546, ఎస్.ఇర్ఫానా-524 మార్కులతో ప్రతిభ కనబరిచారు. తడకనపల్లె పాఠశాలలో బి.గౌతమి పాఠశాల టాపర్‌గా నిలిచారు.



బి.మీనాక్షి బాయి -575



కె.యామిని 564



సురేఖ 548

రైతన్న కుమారుడికి 586 మార్కులు

కోడుమూరు రూరల్: పదో తరగతి ఫలితాల్లో కోడుమూరు మండలం గోరంట్ల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి మహేష్ 586 మార్కులతో ప్రతిభ కనబరిచాడు. దేవనకొండ మండలం పి.కోటకొండకు చెందిన చెన్నకేశవులు, వరలక్ష్మి దంపతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడైన మహేష్ అత్యధిక మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందంలో మునిగిపోయారు. ఎంత కష్టమైనా భరించి తమ కుమారుడిని ఇంజినీర్ చేయాలన్నదే తమ కోరికన్నారు.



అత్యధిక మార్కులు సాధించిన మహేష్‌తో తల్లిదండ్రులు

సత్తా చాటిన నేతన్న కుమారుడు

కోడుమూరు రూరల్: పదో తరగతి ఫలితాల్లో చేనేత కుటుంబానికి చెందిన విద్యార్థి సత్తాచాటాడు. కోడుమూరుకు చెందిన గోపాల్, సుశీలమ్మ దంపతులు మగ్గం నేస్తూ పిల్లలను చదివించుకుంటున్నారు. వీరి కుమారుడైన ప్రశాంత్ కుమార్ కోడుమూరులోని మోడల్ స్కూల్లో చదువుతూ సోమవారం వెలువడిన పదో ఫలితాల్లో 586మార్కులు సాధించాడు. కుమారుడు అత్యధిక మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందోత్సవాల్లో మునిగిపోయారు. ప్రశాంత్‌కుమార్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి అభినందించారు.



విద్యార్థి ప్రశాంత్ కుమార్‌కు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

అట్టహాసంగా నామినేషన్ పర్వం





వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి, భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

- పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని నామినేషన్ దాఖలు
- భారీగా తరలివచ్చిన పార్టీనాయకులు, కార్యకర్తలు
- ఆల్‌దిబెస్ట్ చెప్పిన అభిమానులు
- జనజాతరను తలపించిన ర్యాలీ
- రెపరెపలాడిన వైఎస్సార్‌సీపీ జెండాలు

కల్లూరు/పాణ్యం: వైఎస్సార్‌సీపీ పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం అట్టహాసంగా సాగింది. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. స్వగృహం నుంచి ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన ర్యాలీ కల్లూరు చెన్నమ్మ సర్కిల్, పాత కల్లూరు, ఈద్గా, ఆనంద్ థియేటర్, హంద్రీ కాజ్‌వే, కిసాన్ ఘాట్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. వేలాదిగా తరలివచ్చిన జనానికి కాటసాని ఓపెన్ టాప్ వాహనంపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మళ్లీ విజయం మీదేనని ఆయనకు ఆల్‌ది బెస్ట్ చెప్పారు. అభిమాన జన సంద్రం మధ్య 11 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకున్న తర్వాత కాటసాని కుటుంబ సభ్యులతో కలిసి పాణ్యం నియోజకవర్గ ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ర్యాలీకి ముందు కాటసాని తన స్వగృహంలో సర్వమత ప్రార్థనలు, ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఓపెన్ టాప్ వాహనంపై తన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి, కుమార్తెలు మాధవీలత, దేదీప్యరాణితో కలిసి ర్యాలీగా బయలుదేరి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద పార్టీ నాయకులు, అభిమానులు క్రేన్‌తో భారీ గజమాల వేశారు. అలాగే కర్నూలు మెడికల్ కళాశాల వద్ద రెండు క్రేన్‌లతో భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ఆనంద్ థియేటర్ సమీపంలో హంద్రీ నది బ్రిడ్జి వద్ద చిన్నారులు ప్రత్యేకంగా 'ఆల్ ది బెస్ట్ కాటసాని సార్' అని స్వాగతం పలికారు. ఎండను సైతం లెక్క చేయకుండా పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కల్లూరు అర్బన్, కల్లూరు గ్రామీణ, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాలకు చెందిన నాయకులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇష్ట దైవానికి పూజలు

ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి తన ఇష్టదైవం యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్నారు. నామినేషన్ పత్రాలను స్వామి వద్ద ఉంచి పూజలు చేయించారు. 1985 నుంచి ఇప్పటి వరకు ఆయన తొమ్మిదిసార్లు నామినేషన్ వేశారు. 2019 మార్చి 22వ తేదీ నామినేషన్ వేశారు. ఈసారి కూడా ఏప్రిల్ 22వ తేదీ నామినేషన్ దాఖలు చేశారు.

గడివేముల నుంచి తరలివెళ్లిన నాయకులు

గడివేముల: పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి, ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, గని అనందర్‌రెడ్డి, పెసరవాయి శివానందరెడ్డి, గడిగరేవుల సర్పంచ్ బీఎస్ రామ్మోహన్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, కరిమద్దెల పుల్లయ్య, దాలు స్వామి, కృష్ణారెడ్డి, పోగుల చంద్రశేఖరరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘనాథరెడ్డి, రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, సర్వేష్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి ఉన్నారు.



స్వాగతం పలికేందుకు వేచివున్న మహిళలు



కాటసాని కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు



క్రేన్‌తో గజమాల వేస్తున్న అభిమానులు



గడివేముల నుంచి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమాభివృద్ధే లక్ష్యం

నామినేషన్ దాఖలు అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని విలేకరులతో మాట్లాడుతూ.. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే పాణ్యంలో తనను గెలిపిస్తాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించామని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ఇంటి వద్దే అన్ని రకాల సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేగా ఇప్పటికే పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశానన్నారు. మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. మల్లికార్జున రిజర్వాయర్‌తో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల మండలాలకు తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. జీవితాంతం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కాటసాని శివనరసింహారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపకు మేలు చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

కోడుమూరు రూరల్: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోడుమూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ భార్య స్టెల్లా సతీష్ ప్రజలను కోరారు. సోమవారం కోడుమూరులోని సుందరయ్య నగర్, ఒకటో వార్డులో జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపసర్పంచ్ మాదులు, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, నాయకులు షాజిత్ అలీ, మల్లారెడ్డి, తేనేశ్వరరెడ్డి, మగ్బుల్‌బాషా, కల్యాణ్, వీర, లింగమయ్య, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కోడుమూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్టెల్లా సతీష్



ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్‌కు మద్దతుగా గుడిపాడులో మాట్లాడుతున్న కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

గూడూరు రూరల్: పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని.. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం గుడిపాడు, పెంచికలపాడులో మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ, కొత్తకోట ప్రకాష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవినీతికి అవకాశం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకే చేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామాల్లో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో తాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారం చూపుతామన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు మౌలాలి, గూడూరు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పీఎస్ అస్లాం, లక్ష్మన్న, సర్పంచ్ లతమ్మ, నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మధుసూదన్, కొండారెడ్డి, సుంకన్న పాల్గొన్నారు.

నేడు రథోత్సవం

గూడూరు రూరల్: మండల పరిధిలోని కె.నాగలాపురం గ్రామదేవత సుంకులాపరమేశ్వరీ దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసయ్య తెలిపారు. నిత్య పూజలు, రథాంగ హోమం, శిఖర పూజలు జరుగుతాయన్నారు. బుధవారం మండపారాధన, ఉద్వాసన, లింగమన్నపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు.